# కోడెగాడి గోడు

వచనరూపకం : ఉప్పల లక్ష్మణరావు


కల్లబొల్లి సాకులు సెప్పి నన్నొల్లి కుంది, అలక సేసి నన్నేలుకోనంది ఇల్లాలు నన్నొగ్గేసి యెల్లిపోయింది. నట్టింటి లోన బార్లైయెలుగుతున్నా ఆఁ వాపసీకట్లు అడినే గూళ్ళు కట్టుకున్నాయి. ఉడిపి శ్రీకిష్టుడెట్టిన మేకుల మెతుకులు, సెర్లోట అలికేవాడిన గోపికల్లే నా కడుపులోన కేరింత లెడుతున్నాయి. యింట అదదుఃటేను కమ్మంగ కూడొండి పెట్టేను. మెతుకు సివుకినా, కెఁడు కసింత మాడినా తొడ పాశమెడితేను పల్లకు దేవ. నాను కల్లు కుడిసొచ్చి దానొల్లు సితకబాది, ఝిల్లిని కక్కి కంగాళిసేసినా. నడుమెల్లవొంచి, నేలల్ల కడిగి, యిల్లంత అలికి వాకల్ల ముగ్గెట్టి, యెంగ మొగ్గల్లే యేగుసుక్క యెలిగి పోతుంటానె, మూడు పొక్కిళ్ళ పొయ్యి రాజేసి — పాలు పొంగించి, నీళ్ళు మరిగించి, పొరుగింటికి పారెల్లి టీ గుండ దండుకొని తెచ్చి, తిరపమెత్తి చీని అరువు అడిగి తెచ్చి, నాచేత "టా" కుడిపించి పనిలోకి పంపేను నన్ను. బుస్కోటు బొత్తాంవులు సంగ కుట్టి అట్టనాగ "బెల్‌బాటమ్" ఇస్త్రీ జేసి, బాటాజోళ్ళకంత అంగారు నలుపు రంగేసి, బూడ్స్‌ల్ల నిగనిగ బురుసు కొట్టి, పాదాలు పూఁతో పూజించి, పాదరక్షలు తొడిగించి లేసులు దూ ము దేసి, నా సేతి పిడిగుద్దు నడ్డిమీద దసి సూసి, నా నోట యీడుకోలు మాటగ "ఖబడ్దార్"! హుషారు యినుకుండి, యీది గుమ్మందాక నా యెంటబడి, నా అడుగులకి మడుగులొత్తి, పనికి నన్ను సాగనంపేను. మరి నాను యీపె తలుపు గొళ్ళెమెట్టి కప్పతాళం బిగించి, గెట్టిగ లాగి సూసి, "బెల్-బాటమ్" జేబుకోన బీగం బద్రపరసి, సీకు సి తలులేక ఆఫీసుకెల్లిపోయేను.

తొలికాన్పులు మూడు సీళ్ళాడి, బొడ్డుకోసిన ఆడపాపల్ని నా సేతుల యెడితేను, కొడుకుని కనలేని కడుపుకంటే గొడ్రాలి కడుపు మేలని తిట్లు పడతిట్టినాను. తొలి కాన్పుకి యింటిదాయి కూతుర్ని పెసవించిందంటేను తొలి తప్పుకాసి మొగోడు సెమించొచ్చులే మలి పురిటికి మల్ల ఆ పిల్లనే కన్నదంటేను, పంచాంగం యోగించలేదనీ, కొండమీద పైన ధోసం మోపి ఆడదాయిని మన్నించొచ్చు. పరవ నేదునే. మరి మూడో సారి మల్ల పెళ్లాం సాకిరేవెట్టి కూతుర్ని కన్నదంటే - నలుగురిలోన తలెత్తుకుని తిరిగే మొగాడు మొకం సూపించగలడా! — తల తీసి నట్టుంచేను! యేలినాటి శని యిరగడవుతాదని పచ్చిపురటాల పొత్తి కడుపుకి గరిటికాడ కాల్చి వాతలెట్టినా. పాతివ్రత్యం పాలించి, యిల్లాలు పల్లెత్తి పలకనేనేదు. కళ్ళంట తడి కార్సనేనేదు. పసి బిడ్డకి పసుపు రాసి, తొట్టిలోపెట్టిన మరునాటి రాతిరికి నా పడక సేరి పతిసేవ సేసింది.

నా సీడ యిచ్చాను. కొంప అద్దె తీర్చేసేర్చాను లచ్చనంగ. కట్నం క్కంద కిచ్చాను. పసందుగ నైలాను కోకలు నాలుగు, జయలచ్చిమి పాసను రవికలు మరి నాలుగు. నా కళ్ళకి పండుగ సేసుకుందుకి కూడెట్టాను మూడు పూటల కడుపు నిండుగ. కొడుకుని కంటదని నిండాసతో గుండెమీద తలెట్టి కులికినాను. బుగ్గమీద సిటికేసి ముక్కు కొన కొరికినాను. పెదాలు తడిసేసి ముద్దుల ముంచినాను, నాను సేసినలోటేటో సింహాద్రి అప్పన్నకే యెరుక!

బైకలని బొంకి నన్నొల్లకుంది, వలపు సూపులు సూపుతూనే నన్నేలుకోనంది, కట్టుకున్న యిల్లాలు నన్నిడి పెల్లిపోయింది.!

పల్లె యీది పలుగాకి పోకిరి పార్వతీసుతోనే నెగిసిపోనాదో, గాంధినగరంతోట రాఁవుడు గిరీసుతోనే లేసిపోనాదో, అసిక లోద్దు అందాలరాయుడు



ఆ(వి రేసుగాడితోనే సేరి పోనాదో, కస్పులోన కుస్తీవొస్తాదు కురేసుకాడ కులుకు తున్నాదో. రంపసాయిల రౌడి నాయుడు రంగేసుతోకూడి సింగారాలు రుసి సూపుతాఁదో, సంద్రమాపేట తోట సంబరాల రాఁవుడు రాఁవేఁసు తోటమీద సీత్రై కూర్చుండి సరస వాఁడుతుందో? రోజులు దొర్లినాయి. అర్నెల్లు అరిగిపోనాయి. ఆడేటి మరలు మఁదెట్టినాగో-మరి నా గడప తొక్కనే నేదు, నాయాడది. పండంటి నా కాపు రంలోన నిప్పు లోసింది. యెల్లిపోయిన కాలం కలలోనైన మరిరాదు. యేటిలోన పారినసీరు మరి చేలకిరాదు. కొత్త సీటి తోనె పైరు యెట్టాల.

పెల్లాం నన్నొదిలి పారిపోయింది
వేవిళ్ళని నా కంట దుమ్ముగొట్టి
నన్నొల్లకుంది నా దారిన నన్ను
సూసుకోమంది.

ఊరల్ల వాడల్ల యెతికి మల్లి యింటికి తమ్మంటే మొగోడి ఆ తోరు మంట కలిసి పోదా! మొగుడిఆడాలోంచి పారొచ్చి, పెనిఁవిటి పడకలోంచి నెగి సొచ్చిన ఆడదాయిని రచ్చకీడ్చి కచ్చ తీర్చుకోకుంటే లోకంల నీతి నిలగల్లు తుంటేటి? పగబట్టిన కోడె తాసుని నాను, కాటేయక మానుతానేటి? కోర్టు కె డి తే ను యిడాకులిడతారు. ఆడ బొట్టెల్ని మొగోడి నెత్తివి రుద్దుతారు. సెని యిరగడవుతాది. సరికొత్త మగ నాలు కావాలని వూరులోన కబురెట్టాల! పత్రికలోన పెకటన యేయిందాల. సినిమాలోన స్లైడు రాపించి సూపించే యేర్పాటు సెయ్యాల. ఆడ కూతుళ్ళకే కరువొచ్చినాదా తెలుగు నాట? "క్ష" అంటే పాదాల కాడ వాల్తాయి "కోటి" పిట్టలు. మందు ధరలూ ఎండినపంటలూ, పేరు సెప్పి ఖఁడించి ఖరారు నామా రాపించి యిమ్మంటే నా పాదాలకాడ పిట్టతోనే యెడతారు. దొంగ బంగారం పది తులాలు, నగదు మంచి నోట్లు పద యేలు, పెళ్ళిళ్ళ పేరయ్యకి బేరమిస్తేను. అరనిమిసంలోన ఆడతోయిన తీరతం యెదురయేను. మల్లి వొస్తది వరొక బొట్టె. మగరాజు తల్సుకుంటె మనువుకి లోటేటి? నల్లబజారులో అల్లుళ్ళ కోసఁ వని నోట్లకట్టలు సేతబట్టి బొట్టెల తంద్రులు యెగబడుతుంటే, నాకేటి కొదవ! కొండమీద అప్పుడు సల్లగుండాల గాని! నెల జీతం అటుంచి, డియ్యేలు, టియ్యేలు మామూళ్ళతో కలిపి రెండు సేతులా మూడొందలు గడించే మగ మారాజున్నాను.

కడుపులోన కొడుకున్నడని సెప్పి
నన్నొల్లకుండి, కలుకులాడి అలక
నేసి నన్నేలుకోనంది. యిల్లాలు
నన్నొగ్గేసి నెగిసిపోయింది.


(చలి)

జ్యోతి



# బహుమతి రు. 100

# శ్రీశ్రీ నిర్వహిస్తున్న పదబంధ ప్రహేళిక



ఆ ధా రా లు

అక్టోబరు '80

అడ్డం

1. పూర్వం తూర్పు 3. ఆ కెరటం 5. వరూధిని వీణ దేనికి మేళం? 6 తుది చూపు! 8. అకొన్న కంచెకు ఆహారం 9. అధమం 11. పాడితో పేలుతుంది 13. 25. జానకి, ఊర్మిళా 15. అమ్మ 16. అభినందనకీ, ఆప్యాయానికి 17. అంటుకుంటే ప్రమాదం 19. అటు వైపునుంచి వచ్చేది 22. మాయించడం మంచిది కాదు 23. రేడు రేరాజు 25. చూ. 13 26. మనసొంతం (తలకిందులు) 28. కొండదారి 30. వినాయకుడు 31. స - రమ్మంటారు (అటునుంచి)